క్లుప్తంగా

రాజన్నదొర కృషితో అభివృద్ధి పనులు


వైస్ఎంపీపీ రెడ్డి సురేష్

సాలూరు: ఉపముఖ్యమంత్రి, గిరిజనసంక్షేమశాఖామంత్రి పీడిక రాజన్నదొర కృషితో మండలంలో ముమ్మరంగా అభివృద్ధి పనులు జరుగుతున్నాయని వైస్ఎంపీపీ రెడ్డి సురేష్ అన్నారు. ఈ మేరకు శుక్రవారం ఆయన మండల పరిషత్ కార్యాలయంలో మాట్లాడుతూ, ఉపముఖ్యమంత్రి రాజన్నదొర ప్రత్యేక చొరవతో మండలంలోని గిరిశిఖర, మైదాన ప్రాంతాల్లో గ్రామాలకు రహదారులు, డ్రైనేజీలు, సీసీ రోడ్లు తదితర అభివృద్ధి పనులు జరుగుతున్నాయని వివరించారు. దశాబ్దాలుగా మరమ్మతుల బారిన పడిన గ్రామాల్లోని 60 అంగన్వాడీ భవనాలకు మరమ్మతులు, వసతుల కల్పనకు నిధులు మంజూరు కాగా సుమారు రూ.6కోట్ల27 లక్షలతో పనులు నిర్వహిస్తున్నట్లు వివరించారు.

మక్కువలో తీరనున్న నీటి కష్టాలు


బీసీ కాలనీలో ఇంటింటా కుళాయి ఏర్పాటుకు పైప్‌లైన్ వేస్తున్న దశ్యం

మక్కువ: మండల కేంద్రంలోని ప్రజల తాగునీటి కష్టాలు తీరనున్నాయి. బీసీ కాలనీ, మార్కెట్ యార్డ్, గాంధీనగర్, నాయుడువీధి తదితర ప్రాంతాల్లో ఇంటింటి కుళాయిలు ఏర్పాటుచేసేందుకు అవసరమైన పైప్‌లైన్‌ను జెడ్పీటీసీ మావుడి శ్రీనివాసరావు, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు మావుడి రంగునాయుడు దగ్గరుండి ఏర్పాటు చేయిస్తున్నారు. ఏటా వేసవికాలంలో మక్కువ ప్రజలు తాగునీటి కోసం అనేక ఇబ్బందులు పడాల్సి వస్తోంది. ఇంటింటి కుళాయిలు ఏర్పాటైతే తాగునీటి కష్టాలు తీరుతాయని స్థానికులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

విభిన్న ప్రతిభావంతుల దినోత్సవం రేపు

పార్వతీపురం: విభిన్న ప్రతిభావంతుల దినోత్సవాన్ని ఈనెల 3న ఆదివారం నిర్వహిస్తున్నట్లు విభిన్న ప్రతిభావంతుల సంక్షేమ శాఖ సహాయ సంచాలకురాలు కవిత శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. విభిన్న ప్రతిభావంతుల దినోత్సవం ఆదివారం మధ్యాహ్నం 3 గంటల నుంచి ఐటీడీఏ గిరిమిత్ర సమావేశ మందిరంలో జరుగుతుందని ఆమె చెప్పారు. ఈ కార్యక్రమంలో విభిన్న ప్రతిభావంతులు, ఆయా సంఘాల ప్రతినిధులు పాల్గొనాలని కోరారు. ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొంటారన్నారు.

వినియోగదారుల హక్కులపై అవగాహన కలిగి ఉండాలి


విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న వినియోగదారుల సంఘం సభ్యులు

పార్వతీపురం టౌన్: విద్యార్థులు వినియోగదారుల హక్కులపై అవగాహన కలిగి ఉండాలని వినియోగదారుల సంఘం జనరల్ సెక్రటరీ మాన్యం రామకృష్ణ అన్నారు. ఈ మేరకు శుక్రవారం ఆయన పార్వతీపురంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో వినియోగదారుల హక్కులపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వినియోగదారుల వ్యవహారాలపై విద్యార్థులకు పాఠశాల స్థాయి నుంచి అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ప్రమాదకరమైన వస్తువుల నుంచి సేవల నుంచి తమను తాము రక్షించుకునే హక్కులపై ఈ సందర్భంగా ఆయన అవగాహన కల్పించారు. కార్యక్రమంలో లక్ష్మణరావు, శ్రీహరి, ఈశ్వర్, విద్యార్థులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

గడువులోగా రేషన్ పంపిణీ చేయాలి

సీతానగరం: ప్రభుత్వం సమకూర్చిన నిత్యావసర సరుకులను వినియోగ దారులకు నిర్దేశించిన గడువులోగా, డీలర్లు పంపిణీ చేయాలని రెవెన్యూ డివిజనల్ అధికారి కె.హేమలత ఆదేశించారు. ఈ మేరకు మండలంలోని మరిపివలస, ఇప్పలవలస, నిడగల్లు, పెదభోగిలి, గుచ్చిమి రేషన్ డిపోల్లో వినియోగదారులకు ఏవిధంగా రేషన్ పంపిణీ జరుగుతుంతో ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఇప్పలవలసలో ఆర్డీవో హేమలత మాట్లాడుతూ ప్రజలు నిరంతరం పనుల్లో ఉన్నందున తెలవారుజామునే వినియోగదారులకు రేషన్ పంపిణీ చేయాలని ప్రభుత్వం మార్గదర్శకాలు విడుదల చేసిందన్నారు. వినియోగదారులకు ఉచితంగా బియ్యం, రాయితీపై కందిపప్పు, పంచదార ప్రభుత్వం పంపిణీ చేస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో ఆర్ఐ ఎస్.శ్రీనివాసరావు, వీఆర్వోలు, గ్రామవలంటీర్లు, డీలర్ యు.సింహాచలం పాల్గొన్నారు.


సీతానగరం: వెంకటాపురంలో పింఛన్ అందజేస్తున్న సచివాలయ కన్వీనర్ ముకుందరావు


సీతానగరం: తామరఖండిలో వృద్ధులకు పింఛన్ పంపిణీ చేస్తున్న పీఏసీఎస్ చైర్మన్ మన్మథరావు

ఠంచన్‌గా పెన్షన్ పంపిణీ


బలిజిపేట: పెదపెంకిలో పింఛన్ అందిస్తున్న ఎంపీపీ నాగమణి

సీతానగరం: ప్రతినెలా అమలవుతున్న జగనన్న పింఛన్ కానుకల్లో భాగంగా శుక్రవారం మండలంలోని అన్ని గ్రామాల్లో వలంటీర్లు లబ్ధిదారుల ఇళ్లకు ఉదయం 6 గంటలకే వెళ్లి స్థానిక సంస్థల ప్రజాప్రతినిధుల చేతుల మీదుగా పంపిణీ చేయడంతో వారి ముఖాల్లో ఆనందం వెల్లివిరిసింది. ఈ మేరకు లచ్చయ్యపేటలో జెడ్పీటీసీ ఎం.బాబ్జీ, సర్పంచ్ సీహెచ్ కృష్ణ, ఎంపీటీసీ ఎ.సింహాచలం పెన్షన్లు అందజేశారు. వెంకటాపురంలో సచివాలయ కన్వీనరు బి.ముకుందరావు వలంటీర్ల ఆధ్వర్యంలో పెన్షన్లు పంపిణీ చేశారు.


సీతానగరం: లచ్చయ్యపేటలో పంపిణీ చేస్తున్న జెడ్పీటీసీ ఎం. బాబ్జీ

రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన

బలిజిపేట: మండలంలోని అరసాడ ఆర్అండ్‌బీ జంక్షన్ నుంచి చెల్లెంపేట వరకు బీటీ రోడ్డు నిర్మాణానికి ఎమ్మెల్యే జోగారావు టెంకాయ కొట్టి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జోగారావు మాట్లాడుతూ రూ.92లక్షలతో 850మీటర్ల బీటీ రోడ్డు నిర్మాణం జరగనుందని, ఇప్పటికే చెల్లెంపేట నుంచి బొబ్బిలి–బలిజిపేట ఆర్అండ్‌బీ రోడ్డు నిర్మాణం జరుగుతున్నట్లు తెలిపారు. దీంతో అరసాడ జంక్షన్ నుంచి చెల్లెంపేట గ్రామానికి రావడానికి రహదారి సౌకర్యం పూర్తిగా ఏర్పడినట్లేనన్నారు. గతంలో గ్రామస్తులకు ఇచ్చిన హామీ మేరకు ఈ పనులు చేపడుతున్నట్లు చెప్పారు. అదే విధంగా మండలంలోని వివిధ గ్రామాలకు బీటీ రోడ్ల నిర్మాణం త్వరలో పూర్తికానుందన్నారు. అభివృద్ధి, సంక్షేమానికి ప్రజలు పట్టం కట్టాలని, వైఎస్సార్‌సీపీ ప్రభుత్వాన్ని తిరిగి అధికారంలోకి తీసుకువచ్చి, జగన్మోహన్ రెడ్డిని మళ్లీ సీఎంగా గెలిపించుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ నాగమణి, జెడ్పీటీసీ ఎ.రవికుమార్, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు పి.మురళీకృష్ణ, శివరాంపురం సర్పంచ్ ఆర్.శ్రీనివాసరావు, మండల సచివాలయ కన్వీనర్ల సంఘం అధ్యక్షుడు శ్రీరాములునాయుడు, వివిధ గ్రామాలకు చెందిన నాయకులు, సర్పంచ్‌లు, అధికారులు పాల్గొన్నారు.


టెంకాయ కొట్టిన ఎమ్మెల్యే జోగారావు

ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

బలిజిపేట: రైతులకు అన్యాయం చేయవద్దని, రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలుచేసి వారికి ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర వచ్చేలా చూడాలని ఎమ్మెల్యే అలజంగి జోగారావు కోరారు. ఈ మేరకు బలిజిపేట మండలంలోని అరసాడలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శుక్రవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అనుకోని కారణాలవల్ల ధాన్యం రంగు మారినా రైతుల నుంచి కొనుగోలు చేయాలన్నారు. 2023–24ఖరీఫ్ సీజన్‌లో ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర సాధారణ రకం క్వింటా రూ.2,183లు, ఎ–గ్రేడ్ రకం క్వింటా రూ.2,203లు లెక్కన రైతులకు అందించాలని చెప్పారు. నియోజకవర్గంలో 56ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ధాన్యం కొనుగోలు చేసేందుకు సిద్ధం చేశామన్నారు. ఎటువంటి పొరపాట్లు జరిగినా రైతులు అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీపీ జి.నాగమణి, జెడ్పీటీసీ ఎ.రవికుమార్, వైఎస్సార్‌సీపీ మండలశాఖ అధ్యక్షుడు పి.మురళీకృష్ణ, పి.రామకృష్ణ, మూడు మండలాల వ్యవసాయశాఖ అధికారులు, సిబ్బంది, వివిధ గ్రామాలకు చెందిన నాయకులు పాల్గొన్నారు.

ఈవీఎంలపై ఓటర్లకు అవగాహన

- ఆర్డీఓ హేమలత

పార్వతీపురంటౌన్: ఈవీఎంలపై ఓటర్లకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పిస్తామని రెవెన్యూ డివిజన్ అధికారి, పోలింగ్ ఆఫీసర్ కె. హేమలత అన్నారు. ఈ మేరకు ఆమె ఆర్డీఓ కార్యాలయంలో శుక్రవారం మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాబోయే ఎన్నికల నేపథ్యంలో రెవెన్యూ డివిజనల్ కార్యాలయంలో పట్టణ ప్రాంత ప్రజలకు ప్రతిరోజూ ఈవీఎంలపై అవగాహన కల్పిస్తామన్నారు. గ్రామాల్లో ఎండీపీ వాహనంతో ఈవీఎంలపై అవగాహన కార్యక్రమం చేపడతామని తెలిపారు. పార్వతీపురంలో నియోజకవర్గంలో గల మొత్తం 232 పోలింగ్ కేంద్రాల్లో షెడ్యూల్ ప్రకారం బీఎల్‌ఓలు, ఇతర సిబ్బంది ప్రతిరోజూ అవగాహన కల్పిస్తారన్నారు. జనవరి 10వ తేదీవరకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని చెప్పారు. కార్యక్రమంలో తహసీల్దార్ శివన్నారాయణ పాల్గొన్నారు.

ప్రైవేట్ ఆస్తి దారులు హక్కు పత్రాలను సమర్పించాలి

అర్బన్ రీసర్వేలో భాగంగా పట్టణంలో గల ప్రైవేట్ ఆస్తి దారులు హక్కు పత్రాలను సచివాలయాలకు సమర్పించాలని ఆర్డీఓ హేమలత అన్నారు. ఈ మేరకు శుక్రవారం ఆమె స్థానిక మున్సిపల్ కార్యాలయంలో అధికారులతో సమావేశం ఏర్పాటు చేశారు. అనంతరం పార్వతీపురం పట్టణంలో జరిగే అర్బన్ రీ సర్వేను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ డిసెంబర్ 20 నాటికి పట్టణ రీ సర్వేను పూర్తి చేసి ఆస్తి హక్కు దారులకు జగనన్న శాశ్వత భూహక్కుపట్టాలను ఇవ్వాలని లక్ష్యంగా చేసుకోవాలని అధికారులకు స్పష్టం చేశారు.


సమావేశంలో మాట్లాడుతున్న ఆర్డీఓ హేమలత

సకాలంలో గృహ నిర్మాణాలు పూర్తిచేయాలి

సకాలంలో గృహ నిర్మాణాలు పూర్తిచేయాలని మున్సిపల్ కమిషనర్ రామప్పలనాయుడు అన్నారు. మున్సిపల్ కార్యాలయంలో ఆర్డీఓ హేమలత ఆధ్వర్యంలో గృహ నిర్మాణాలపై సమీక్షా సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వాదేశాల మేరకు డిసెంబర్, జనవరి నెలల్లో మెగా కంప్లీషన్ డ్రైవ్ నిర్వహించి గృహ నిర్మాణాలను పూర్తి చేయాలని కోరారు.

విశ్వబ్రాహ్మణులకు అండగా వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం

పార్వతీపురంటౌన్: విశ్వబ్రాహ్మణులకు అండగా నిలిచేది వైఎస్సార్‌సీపీ ప్రభుత్వమేనని ఎమ్మెల్యే అలజంగి జోగారావు అన్నారు. పార్వతీపురం పురపాలక సంఘం పరిధిలో గల విశ్వబ్రాహ్మణ కులస్తులు శ్రీ పార్వతీదేవి కార్పెంటర్స్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన సమావేశంలో ముఖ్య అతిథిగా ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత ప్రభుత్వాలు విశ్వబ్రాహ్మణులను కనీసం గుర్తించకపోతే సీఎం జగన్ ప్రభుత్వం వచ్చాక ప్రతి ఒక్క కుటుంబానికి న్యాయం జరగడమే కాకుండా అందరికీ కూడా ఎల్లప్పుడూ అండగా నిలిచి మీకు తోడు నీడగా ఉంటున్నామన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ బోనుగౌరీశ్వరి, యిండుపూరు గున్నేశ్వరరావు, వైఎస్సార్‌సీపీ పట్టణ అధ్యక్షుడు కొండపల్లి బాలకృష్ణ, మున్సిపల్ కో ఆప్షన్ సభ్యులు మేరువా వెంకట్రావు, సంఘం అధ్యక్షుడు కంచరాపు మోహనరావు, ఉపాధ్యక్షుడు, కుల పెద్దలు శంకరరావు మాస్టారు, ముగడ కేశవరావు, ఇతర పెద్దలు, ప్రజలు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

ఎయిడ్స్ రహిత సమాజస్థాపనకు కృషి


సీతానగరం: మాట్లాడుతున్న డాక్టర్ ఉషారాణి

సీతానగరం: ఎయిడ్స్ రహిత సమాజస్థాపనకు ప్రజలందరితోపాటు యువతీ యువకులు కృషి చేయాలని స్థానిక పీహెచ్‌సీ డాక్టర్ ఉషారాణి కోరారు. ప్రపంచ ఎయిడ్స్ నిర్మూలన దినం సందర్భంగా మండల కేంద్రంలోని పీహెచ్‌సీ నుంచి హనుమాన్ జంక్షన్ వరకూ వైద్యారోగ్య అధికార సిబ్బందితో శుక్రవారం ఎయిడ్స్ నివారణ ర్యాలీ జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎయిడ్స్ రహిత సమాజాన్ని తెచ్చేందుకు ప్రభుత్వం పలు సేవాకార్యక్రమాలు, అవగాహన సదస్సులు నిర్వహిస్తోందని చెప్పారు. ఎయిడ్స్ బారిన పడకుండా యువతీ,యువకులు తమవంతుగా తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. గ్రామాల్లో వలంటీర్ల సహకారంతో వైద్య సిబ్బంది అవగాహన సదస్సులు నిర్వహించాలని కోరారు. కార్యక్రమంలో సీహెచ్ఓ ఎస్వీ రమణ, హెల్త్‌సూపర్‌వైజర్లు, సిబ్బంది, ఆశ కార్యకర్తలు, వలంటీర్లు పాల్గొన్నారు.

బలిజిపేటలో ర్యాలీ

బలిజిపేట: ప్రపంచ ఎయిడ్స్ నిర్మూలన దినం సందర్భంగా బలిజిపేట పీహెచ్‌సీ ఆధ్వర్యంలో బలిజిపేటలో శుక్రవారం ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎయిడ్స్ అంటువ్యాధి కాదు. అంటించుకునే వ్యాధి. చీకటి తప్పు ప్రాణానికే ముప్పు. ఒకరికి వాడిన సూదులు, సిరంజులు మరొకరికి వాడితే వ్యాధి వ్యాపిస్తుంది. మౌనం వీడండి హెచ్ఐవీ గురించి తెలుసుకోండి అనే నినాదాలతో ర్యాలీ చేశారు. ఈ సందర్భంగా వైద్యాధికారిణి కిరణ్మయి మాట్లాడుతూ ఎయిడ్స్‌ను పారదోలి బాధితులకు అండగా నిలుద్దామని పిలుపునిచ్చారు. ర్యాలీలో పీహెచ్‌సీ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.


పార్వతీపురం టౌన్ : ర్యాలీని ప్రారంభిస్తున్న డీఎంహెచ్ఓ జగన్నాథ రావు


సాలూరు: పట్టణంలో నిర్వహిస్తున్న ర్యాలీ

ఎయిడ్స్ అంటువ్యాధి కాదు

సాలూరు: ఎయిడ్స్ అంటువ్యాధి కాదని ఏరియా ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రత్నకుమారి అన్నారు. ప్రపంచ ఎయిడ్స్ నివారణ దినం సందర్భంగా శుక్రవారం పట్టణంలోని ఏరియా ఆస్పత్రి నుంచి మెయిన్‌రోడ్డు మీదుగా వైఎస్సార్‌కూడలి వరకు వైద్యారోగ్యశాఖ అధికారులు, సిబ్బంది తదితరులు ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె హెచ్ఐవీ నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ఎయిడ్స్‌కు మందు లేదని నివారణే మార్గమన్నారు. కార్యక్రమంలో వైద్యులు అనిల్‌కుమార్, నీడ్స్ స్వచ్ఛంద సంస్థ డైరెక్టర్ వేణుగోపాలరావు, వైద్యారోగ్యశాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


బలిజిపేట: ర్యాలీ చేస్తున్న పీహెచ్‌సీ వైద్యాధికారి, సిబ్బంది

అవగాహనతో హెచ్ఐవీ–ఎయిడ్స్ నియంత్రణ

పార్వతీపురంటౌన్: హెచ్ఐవీ-ఎయిడ్స్ నియంత్రణ అవగాహనతోనే సాధ్యమవుతుందని పార్వతీపురం మన్యం జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి బి.జగన్నాథ రావు అన్నారు. ప్రపంచ ఎయిడ్స్ నియంత్రణ దినం సందర్భంగా కలెక్టరేట్ నుంచి శుక్రవారం ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఎస్జీఓ హోమ్‌లో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా డీఎంహెచ్ఓ మాట్లాడుతూ హెచ్ఐవీ, ఎయిడ్స్ పట్ల అవగాహన కల్పించడం కోసం ప్రత్యేకంగా ఒక రోజును కేటాయించినట్లు చెప్పారు. 'సమాజమే నడిపించాలి'శీర్షికన 2023 ప్రపంచ ఎయిడ్స్ దినం నిర్వహిస్తున్నారన్నారు.

ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాల్లో హెచ్ఐవీ పరీక్షలు

జిల్లాలో ఉన్న అన్ని ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాల్లో హెచ్ఐవీ పరీక్షలు నిర్వహించడం, హెచ్ఐవీ వ్యాధిగ్రస్తులకు ఏఆర్‌టీ కేంద్రంలో ఉచితంగా మందులు పంపిణీ చేస్తున్నట్లు వివరించారు.

జిల్లాస్థాయిలో క్విజ్, మారథాన్, చిత్రలేఖనం పోటీలు

ఎయిడ్స్ నియంత్రణ దినం సందర్భంగా జిల్లాలో గల కళాశాల విద్యార్థులు, యువతకు హెచ్ఐవీ/ఎయిడ్స్ పై జిల్లా స్థాయిలో క్విజ్, మారథాన్, చిత్ర లేఖన పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో విజేతలకు, మంచి సేవలు అందించిన వైద్యులు, సిబ్బంది, స్వచ్ఛంద సంస్థలు, కార్యకర్తలకు ప్రశంసాపత్రం, జ్ఞాపికలను డీఎంహెచ్ఓ అందజేశారు. కార్యక్రమంలో జిల్లా ఆస్పత్రుల సమన్వయాధికారి డాక్టర్ బి.వాగ్దేవి, ఆర్‌బీ ఎస్‌కే ప్రాజెక్టు అధికారి డాక్టర్ ధవళ భాస్కరరావు, జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి లోచర్ల రమేష్, జిల్లా ఎయిడ్స్ నియంత్రణ అధికారి డాక్టర్ ఎం.వినోద్, జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి టి.జగన్‌మోహన్‌రావు, ఐఎంఏ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ యాళ్ల వివేక్, జిల్లా ఎయిడ్స్ నియంత్రణ యూనిట్ పర్యవేక్షకుడు ఎస్.సాక్షి గోపాల రావు, నాన్ గెజిటెడ్ అధికారుల సంఘం అధ్యక్షుడు జీవీఆర్ఎస్ కిశోర్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రాభివృద్ధే సీఎం జగనన్న లక్ష్యం

- ఎమ్మెల్యే అలజంగి జోగారావు


బలిజిపేట: సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరించిన జెడ్పీటీసీ రవికుమార్


పార్వతీపురం టౌన్: పట్టణంలో నిర్వహించిన వై ఏపీ నీడ్స్ జగన్ ర్యాలీలో పాల్గొన్న మున్సిపల్ చైర్ పర్సన్ బోను గౌరీశ్వరి


పార్వతీపురం టౌన్: వైఎస్సార్‌సీపీ జెండాను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే జోగారావు


సీతానగరం: గ్రామంలో ర్యాలీ చేస్తున్న జెడ్పీటీసీ ఎం బాబ్జీ, వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకుడు బి శ్రీరాములునాయుడు


పార్వతీపురం టౌన్: సచివాలయ భవనాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే జోగారావు

పార్వతీపురంటౌన్: రాష్ట్రాభివృద్ధే సీఎం జగనన్న లక్ష్యమని ఎమ్మెల్యే జోగారావు అన్నారు. పార్వతీపురం మండలంలోని డోకిశీల సచివాలయం పరిధిలో శుక్రవారం నిర్వహించిన వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో ఆయన పాల్గొని, సంక్షేమ అభివృద్ధి పథకాల లబ్ధిని తెలియచేసే డిస్ ప్లే బోర్డ్‌ను సచివాలయం వద్ద ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ డోకిశీల సచివాలయం పరిధిలో అభివృద్ధికోసం నిధులు రూ.24.58 కోట్లు వెచ్చించామని చెప్పారు. గతంలో వైఎస్ జగన్ ప్రతిపక్షంలో ఉండగా ప్రజలకు ఇచ్చిన హామీలే కాకుండా ఇవ్వని హామీలను కూడా నెరవేర్చి అర్హత కలిగిన ప్రతి ఒక్క కుటుంబానికి వైఎస్ జగన్ ప్రభుత్వం సంక్షేమ పథకాలను అందజేసిందన్నారు. అన్ని వర్గాల ప్రజలకు చేదోడు వాదోడుగా నిలిచి, ప్రజలందరి మద్దతు పొందుతూ పేదవాడి మనసు గెలుచుకున్న ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డేనన్నారు. ఇన్ని సంక్షేమ, అభివృద్ధి పథకాలను అమలు చేసి సామాజిక సమతుల్యతను తీసుకువస్తూ పేద, బడుగు, బలహీన వర్గాలకు అన్ని విధాలుగా అండగా నిలుస్తున్న ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డే రాష్ట్రానికి మళ్లీ ముఖ్యమంత్రిగా కావాలని మీరంతా మరోసారి ఆశీర్వదించాలని ప్రజలను కోరారు. అలాగే సీతానగరం మండలం, పార్వతీపురం టౌన్, మక్కువ మండలం, సాలూరు టౌన్, సాలూరు మండలం, బలిజిపేట మండలంలో స్థానిక వైఎస్సార్‌సీపీ నాయకులు వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు.

డోకిశీలలో అభివృద్ధి భవనాల ప్రారంభం

గ్రామాల ప్రగతికి సోపానాలు గ్రామ సచివాలయం, రైతు భరోసా కేంద్రాలని ఎమ్మెల్యే అలజంగి జోగారావు అన్నారు. ఈ మేరకు శుక్రవారం ఆయన మండలంలోని డోకిశీల సచివాలయం పరిధిలో నూతనంగా నిర్మించిన సచివాలయం, రైతు భరోసా కేంద్రాల భవనాలను ప్రారంభించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు బొమ్మి రమేష్, జెడ్పీటీసీ బలగ రేవతమ్మ, వైస్ ఎంపీపీలు బి.రవికుమార్, పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు బి.కృష్ణమూర్తి, మజ్జి శేఖర్, సర్పంచ్ సంపంగి జగదీష్, పార్టీ నాయకులు బలగ నాగేశ్వరరావు, మత్రాపు వాసు, మడక విశ్వనాథం, తదితరులు పాల్గొన్నారు.


సాలూరు: జిల్లేడువలసలో సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరిస్తున్న వైస్ఎంపీపీ రెడ్డి సురేష్, వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యదర్శి దండి శ్రీనివాసరావు, వైఎస్సార్‌సీపీ మండలాధ్యక్షుడు సువ్వాడ భరత్ శ్రీనివాస్ తదితరులు


సాలూరు: మున్సిపాలిటీలోని చిట్లువీధిలో వైఎస్సార్‌సీపీ జెండాను ఆవిష్కరిస్తున్న మున్సిపల్ వైస్‌చైర్మన్ వంగపండు అప్పలనాయుడు తదితరులు


పాచిపెంట: కొటికిపెంటలో సంక్షేమ అభివృద్ధి పథకాల వివరాలున్న డిస్‌ప్లే బోర్డును ఆవిష్కరిస్తున్న ఎంపీపీ బి.ప్రమీల, ఇతర ప్రజాప్రతినిధులు


మక్కువ: వైఎస్సార్‌సీపీ జెండాను ఆవిష్కరిస్తున్న మావుడి రంగునాయుడు